ఈనాడు
కరీంనగర్

# యువతకు క్యాన్సర్‌పై అవగాహన అవసరం

**గణేశ్‌నగర్, న్యూస్‌టుడే :** అత్యధిక మంది క్యాన్సర్‌తో మృతి చెందుతున్నారని అందుకే యువత అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని డాక్టర్ నాగేశ్వర్ అన్నారు ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా గురువారం స్థానిక ఎస్సారార్ కళాశాలలో గురువారం జంతుశాస్త్రం విభాగం, దాత్రి ఫౌండేషన్, స్వర్ణభారతి 2020 ఆధ్వర్యంలో క్యాన్సర్ చికిత్సలో మూలకణాల పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్సలో మూల కణాలు ఎంతగానో తోడ్పడుతాయని దానం చేయడంతో ఒక వ్యక్తికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు కళాశాల ప్రిన్సిపల్ పి నితిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జంతుశాస్త్రం విభాగాధిపతి డి రవీందర్‌రావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు